# పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా ముఖ్యమంత్రి పర్యటన

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 25:**
పెట్టుబడిదారులకు రాష్ట్ర పరిస్థితులపై అవగాహన కల్పించి ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని సీఎం హామీ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో దూరం చేసుకున్న పెట్టుబడిదారులను రాష్ట్రం వైపు ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా దావోస్ పర్యటన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారు. విలేకరుల సమావేశంలో బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు వెల్లడి..



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# విద్యుదాఘాతానికి గురై మహిళా మృతి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 25:**
మండలంలో విద్యుదాఘాతానికి గురై మహిళా మృతి మండల పరిధి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కర్లపాలెం చెందిన సయ్యద్ ఆలీమా (37) ఇంట్లో కరెంటు హీటర్ తీస్తుండగా విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త రఫీతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతరాలి తల్లి నూర్జహాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు. అంత్యక్రియల్లో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పాల్గొని నివాళులు అర్పించారు నాయకులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు భూపతిరావు నక్కల వెంకటస్వామి బాజీ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 25:**
బాపట్ల జిల్లా బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ రాంబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసు సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. పిచ్చి మొక్కలను తొలగించారు. తదుపరి సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీఐ రాంబాబు విజ్ఞప్తి చేశారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుంటామని పోలీసు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్.టి.ఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేపట్టిన విద్యార్థులు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 25:**
ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ ఓటర్ల ప్రాముఖ్యతను తెలుపుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 సంవత్సరం థీమ్, "ఓటు మన హక్కు, మన బాధ్యత". మన ప్రజాస్వామ్యం గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉంది. బాధ్యతాయుతమైన పౌరులుగా, ఓటింగ్‌తో వచ్చే శక్తి మరియు అధికారాలను మనం అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఓటు వేయడం అనేది కేవలం హక్కు మాత్రమే కాదు, మనం గౌరవించే ప్రజాస్వామ్య విలువలు వర్ధిల్లేందుకు మనందరం తప్పక నెరవేర్చాల్సిన బాధ్యత. ఇది మన అభిప్రాయాలను తెలియజేయడానికి, నిర్ణయాలను ప్రభావితం చేయడానికి మరియు మన దేశ భవిష్యత్తును రూపొందించడంలో పాల్గొనడానికి ఒక మార్గం. యువకుల చురుకైన ప్రమేయం, మీ అందరిలాగే, శక్తివంతమైన, మరియు బలమైన ప్రజాస్వామ్యాన్ని



నిర్మించడంలో కీలకం. విమర్శనాత్మక ఆలోచన, పౌర బాధ్యత మరియు ఓటర్లకు సమాచారం ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహనను ప్రోత్సహించే వాతావరణాన్ని సృష్టించడానికి మనము కృషి చేద్దాము అని పిలుపును ఇచ్చారు. ఎన్నికలలో చురుగ్గా పాల్గొనేందుకు మరియు మన సంఘాల్లో బాధ్యతాయుతమైన ఓటింగ్ సందేశాన్ని వ్యాప్తి చేయడంలో సహాయపడటానికి ఈరోజు సమిష్టిగా నిబద్ధతతో నడుచుకుందాం. మన ప్రజాస్వామ్యం రాబోయే తరాలకు బలంగా మరియు శక్తివంతంగా



ఉండేలా చూసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ గౌతమి విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. డాక్టర్ ఈ గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఓ. ఎస్. ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, డాక్టర్ ఎస్ బ్లేస్సి సాగర్, డాక్టర్ వై అరుణ కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై. ఫణీంద్ర కుమార్ తదితర బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పునర్విభజన ప్రక్రియ శరవేగంగా చేపట్టాలి -జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 25:**
ప్రభుత్వ పాఠశాలల పునః నిర్మాణం, పునర్విభజన ప్రక్రియలో భాగంగా బాపట్ల సూర్యలంక వెళ్లే మార్గంలోని సరస్వతి స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 543 మంది విద్యార్థులు నమోదు కాగా విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఆన్ లైన్ లో నిక్షిప్తం చేసిన విద్యార్థుల హాజరు, 13 తరగతి గదులలో విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఒక్కొక్క గదికి ఒక్కొక్క అధికారిని పంపించి హాజరు సరిగా ఉందా లేదా సరి పోల్చి ఫోటోలు తీయించారు. దాదాపు 45 నిమిషాలకుపైగా పాఠశాలలోనే ఉండి దస్త్రాలను పరిశీలించారు. ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 22 మంది ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రతి త్రై మాసంలో 48 పిరియడ్ లు ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలనే నిబంధనలను విధిగా పాటించాలన్నారు. ప్రభుత్వ విధానాలను ఉల్లంఘించరాదని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సిలబస్ పూర్తయిందా లేదా, స్లిప్ టెస్టులు తదితర పరీక్షల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధన సక్రమంగా అందుతుందా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని ఆయన పలు సూచనలు చేశారు. విద్యార్థుల గైర్హాజర్ పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిక్కచ్చిగా విద్యార్థుల హాజరు ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలంటే అధిక పోషకాలున్న బలవర్ధకమైన ఆహారం అందించాలని సూచించారు. అదే ప్రాంగణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధ్యాహ్న భోజనం వడ్డింపును పరిశీలించారు. విద్యా బోధనపై ఆరా తీశారు. తరగతి గదుల ఆరుబయట భోజనం చేస్తున్న విద్యార్థినీలతో కలెక్టర్ మాట్లాడారు. మధ్యాహ్న భోజనం వడ్డింపు, అన్నం, కూరలు రుచిగా ఉన్నాయా లేదా అంటూ విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఈవో పురుషోత్తం, ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా, తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ







**వేటపాలెం, పెన్ పవర్, జనవరి 25**
వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని బాపయ్య నగర్ నందు శనివారం తాహశీల్దార్ శివపార్వతి 25వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందటం వారి బాధ్యత అని ఆమె చెప్పారు. ఓటు హక్కు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని తాహశీల్దార్ శివపార్వతి తెలియజేశారు. అనంతరం ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రత్యేక పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే

**చీరాల, పెన్ పవర్, జనవరి 25**
ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ వేరు వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో చీరాల ఎమ్మెల్యే మద్దలూరు మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి కళ్యాణం, ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.







# జర్నలిస్ట్ కుటుంబానికి వాకర్స్ అసోసియేషన్ ఆర్థిక సాయం



**వేటపాలెం, జనవరి 25 (పెన్ పవర్):**
చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన సీనియర్ పాత్రికేయుడు కొల్లిమర్ల సాంబశివరావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని దేశాయిపేట పంచాయతీ ఆమోదగిరిపట్నం సిలోన్ కాలనీలో ఉన్న సాంబశివరావు స్వగృహం నందు కుటుంబ సభ్యులకు వాకింగ్ సభ్యుల ఆర్థిక సహకారంతో రూ. 26,000 అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, సెక్రటరీ చారగుళ్ళ గురుప్రసాద్, డాక్టర్ మద్దాల వెంకట రమణారావు, గుర్రం బదరీనాథ్, దోగుపర్తి వెంకట సురేష్, చింతా రమేష్, గుద్దంటి రమేష్ బాబు, కొమ్మూరి వీరాంజనేయులు, రాధాకృష్ణ, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు ఏర్పాటుకు ఇచ్చిన నివేదిక రద్దు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే దివి శివరాం







**కందుకూరు పెన్ పవర్, జనవరి 25:**

గత ప్రభుత్వ సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కందుకూరు తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పెట్రోల్ బంకు ఏర్పాటుకు ఇచ్చిన నివేదిక ప్రజల ఆకాంక్ష మేరకు రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ దివి శివరాం అన్నారు. శనివారం పట్టణంలోని శివరాం నివాసంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై ముఖ్యంగా తహసిల్దార్ కార్యాలయంలో పెట్రోల్ బంకు ఏర్పాటు అడ్డుకునేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ ఇప్పటికే సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లామని రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లామని అయినా నిబంధనలకు వ్యతిరేకంగా పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం సర్వే చేయడం దారుణమని ఎట్టి పరిస్థితుల్లో ప్రజల కోసం ఆ ప్రయత్నాలను అడ్డుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అంతకుముందు తహసిల్దార్ కార్యాలయంలో కొలతలు వేస్తున్న వారిని శివరాం తన కమిటీ సభ్యులతో అడ్డుకున్నారు. ఇంకా చుక్కల భూములకు యజమానులకు యాజమాన్య హక్కులు కల్పించడం, రాళ్లపాడు ప్రాజెక్టు కందుకూరు ఏరియా వైద్యశాలలో తగిన స్టాఫ్ ను నియమించడం, రామాయపట్నం పోర్టు సేకరించిన భూముల యజమానులకు నష్టపరిహారం అందించటం, కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడం, ట్రాఫిక్ సమస్య తదితర సమస్యలపై చర్చించారు. సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తోకల వెంకటేశ్వర్లు, పాలేటి కోటేశ్వరరావు, పొడపాటి శ్రీనివాసరావు, రాజేంద్ర బాబు, చింతర బోయిన నరేష్, సుభాన్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై అవగాహన







**కందుకూరు పెన్ పవర్ జనవరి 25**

వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని డీఎస్పీ బాలసుబ్రమణ్యం అన్నారు. కందుకూరు డిఎస్పి సిహెచ్ బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రత పట్ల అవగాహన కొరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బైక్ నడిపే సందర్భాలలో హెల్మెట్ ధరించి నడపవలెనని లేనియెడల ప్రమాదం జరిగిన సందర్భాలలో తలకు గాయాలై చనిపోవడం లేదా తీవ్ర గాయాలు అవుతాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించటం ఆ వ్యక్తికే కాకుండా ఆ కుటుంబం కూడా వీధిన పడకుండా రక్షిస్తుందని ప్రయాణ సమయాల్లో తప్పక హెల్మెట్ ధరించాలని ప్రజలలో అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. అవగాహన చేసిన తర్వాత కూడా ఎవరైనా ధరించకుండా బైకులు నడిపితే చట్ట ప్రకారం జరిమానాలు కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వరరావు, పట్టణ ఎస్సై సాంబశివయ్య తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏ మాలకొండయ్యకు నివాళులర్పించిన డిప్యూటీ తహసిల్దార్



**లింగసముద్రం పెన్ పవర్, జనవరి 25:**

మండల పరిధిలోని వి ఆర్ కోట గ్రామానికి చెందిన వీఆర్ఏ మాలకొండయ్య అనారోగ్యముతో శనివారం మృతి విషయం తెలుసుకున్న డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్ పెక్టర్ రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి అమానుల్లా ఖాన్ గ్రామ నాయకులు, కొండప నాయుడు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ పై అవగాహన

**కందుకూరు పెన్ పవర్, జనవరి 25**

సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కందుకూరులోని ఐదు మండలాల వసతి గృహముల సంబంధించి పదవ తరగతి విద్యార్థులకు శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కాలేజ్ నందు ప్రేరణ, కెరీర్ గైడెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారికత అధికారి శోభారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా గాయత్రి విద్యా పరిషత్తు కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణారావు, డైరెక్టర్ భరద్వాజ్, సాంఘిక సంక్షేమ అధికారి కందుకూరు ఏ వి రమణయ్య, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ చేత ఇంగ్లీషు, హిందీ, మ్యాథమెటిక్స్, తెలుగు, సైన్సు, సోషల్, సైకాలజీ మోటివేషన్ క్లాసెస్ నిర్వహించారు.





## ఏ.కే.యూలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం






**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జనవరి 25**

దేశ వ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సెమినార్ హాల్ నందు ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ భారతావనిలో ఎన్నికల నిర్వహణ అనేది పెద్ద ప్రహసనమని, ఇందు కోసం భారత ఎన్నికల సంఘం రమారమి ఆరు మాసాల ముందు నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు.భారతావనిలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన 1952వ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 16 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని ప్రారంభంలో ఈ నిర్వహణ బాధ్యతను సుకుమార్ సేన్ ఆధ్వర్యంలో చేపట్టి విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. మారిన కాలానికి అనుగుణం గా శాస్త్ర సాంకేతిక రంగాల్లో చోటు చేసుకున్న విప్లవాత్మకమైన మార్పుల కారణంగా నేడు భారత ఎన్నికల సంఘం ఓటు చేర్చుకునే దశ నుంచి ఓటు హక్కును వినియోగించు కునేంత వరకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రొఫెసర్ మూర్తి వివరించారు. అనంతరం రిజిస్ట్రార్ హరిబాబు తన ప్రసంగంలో ఓటు హక్కు ప్రాధాన్యతను యువతీ యువకులకు వివరించారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాలకులను ఎంపిక చేయడం కోసం మాత్రమే గ్రామ పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంటు స్థాయి వరకు ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన వివరించారు. అంతకుముందు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నిర్మలమణి మండే దేవ హర్ష ప్రీతం, సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ పిల్లి వెంకట రావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు





**కందుకూరు పెన్ పవర్ జనవరి 25**

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కందుకూరు నియోజకవర్గస్థాయిలో నిర్వహించబడిన వ్యాస రచన క్విజ్, వక్తృత్వ పోటీలలో కందుకూరు బి ఆర్ ఆక్స్ ఫర్డ్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనను కనపరిచారు. బి.నిహారిక (ప్రథమ స్థానం), షేక్ నజ్లీన్(తృతీయ స్థానం), నిహారిక (తృతీయ స్థానం) లో నిలిచి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ గారి చేతుల మీదుగా శనివారం ప్రశంసా పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై కూడా మంచి అవగాహన ఉన్నప్పుడే వారు ఉత్తమ పౌరులుగా తయారవుతారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు ప్రత్యేకంగా అభినందించారు.

## పేద విద్యార్థులకు కమ్మవారి సేవా సంఘం ఆర్థిక సహాయం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 25**

ఒంగోలు హర్షిణి కాలేజీలో చదువుతూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఇద్దరు విద్యార్థుల ఫీజు నిమిత్తం 40 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీ కృష్ణ అందించారు. జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆళా హనుమంతు రావు, గౌరవ అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ రఘుపతి రావు, పావులూరి బాపయ్య చౌదరి, అబ్బూరి నవీన్, నాగుబోయిన భాస్కర్ రావు, వడ్డెంపూడి సుజాత, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, దుగ్గినేని వెంకటరావు, గోగినేని శ్రీను తదితరులు ఉన్నారు.



## స్కానింగ్ సెంటర్లకు చీరాల ఆర్డీఓ హెచ్చరిక





**చీరాల, పెన్ పవర్, జనవరి 25**

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లు,డాక్టర్లు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు స్పష్టం చేశారు.శిశులింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన కమిటీ సమావేశం శనివారం చీరాల ఆర్డీవో కార్యాలయంలో జరిగింది.ఆర్డీవో మాట్లాడుతూ ఈ పరీక్షలకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు.వీటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.డీఎస్పీ మొయిన్ పాల్గొన్నారు.

## నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**వేటపాలెం, జనవరి 25 (పెన్ పవర్)**

నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చీరాల గ్రామీణ సీఐ శేషగిరిరావు తెలిపారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ చేనేతపురి కాలనీలో వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని, ఫోన్లకు వచ్చే ఎలాంటి లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీలను తెలియజేయవద్దని, అసాంఘిక కార్యక్రమాలను పోలీసులకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, నాగు, పల్లపుల్లి శ్రీనివాసరావు, ఆవుల అశోక్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలి - జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ










**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 25**

అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ప్రతి ఒక్క ఓటర్ తన హక్కు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో ఓటింగే అతి పెద్ద పండుగ అని అన్నారు. ఓటర్లందరూ నిష్పక్షపాతంగా తను హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో పోలింగ్ శాతం పరంగా మన జిల్లా ప్రధమ స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. పట్టణ ప్రాంత ఓటర్లు కూడా మరింత చురుకుగా ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను జయింట్ కలెక్టరు సన్మానించారు. తొలిసారి ఓటర్లుగా నమోదైన వారికి గుర్తింపు కార్డులను అందించారు. ఓటర్ల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడేలా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు ప్రతిజ్ఞ చేయించారు. తొలుత డిల్లీ నుంది చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఇచ్చిని సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్ని వారు వీక్షించారు. ఓటర్లలో అవగాహన పెంచేలా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై కలెక్టరు ఇతర అధికారులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూఅధికారి బి.చిన ఓబులేసు, జిల్లా పంచాయితీ అధికారి వెంకట నాయుడు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్ధ సారధి,డిఆర్ డిఎ,మెప్మా పిడి రవి కుమార్, ఆర్ఐఓ సైమన్ విల్టర్, డి.ఈ.ఓ కిరణ్ కుమార్, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరు. వెంకటేశ్వర రావు, ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఎం. నాగేశ్వర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఆఫీస్ సబార్డినేటర్‌గా ఎన్నికైన అశ్వినీ దేవి

**కొమరోలు పెన్ పవర్ జనవరి 25**



కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆఫీస్ సబార్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న అశ్వినీ దేవి జిల్లా ఉత్తమ ఆఫీస్ సబార్డినేటర్ అవార్డుకు ఎంపికైనట్లుగా శనివారం జిల్లా అధికారులు ప్రకటించారు. అశ్విని దేవి గత రెండు సంవత్సరాలుగా కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ అబార్డినేటర్గా పనిచేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గత జూలైలో నిర్వహించిన సాధారణ బదిలీలలో భాగంగా అశ్వినీ దేవి అల్లినగరం లోని మునునూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ కు బదిలీ అయ్యారు. కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయంలోనూ అల్లినగరం హైస్కూల్లోనూ అశ్వినీ దేవి అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, పలువురితో అభినందనలు అశంసలు పొందారు. అశ్వినీ దేవి సేవలను గుర్తించిన జిల్లా అధికారులు ఆమెను జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు. అశ్వినీ దేవి జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం పట్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ, కోటేశ్వరరావు, సుజాత, చంద్రమోహన్ ,శివరాం, గురువయ్య, ప్రకాష్ రావు తదితరులు అభినందించారు. కాగా కొమరోలు మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు అశ్విని దేవిని అభినందించారు.

## విధులు మరిచి... నిద్రలో మునిగి




**కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 25**

విధులు నిర్వహించే సమయంలో గాఢ నిద్రలో అధికారులు మునిగి తేలుతున్నారు.కొనకనమిట్ల మండలం వద్దిమడుగు గ్రామంలోని సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ శనివారం మధ్యాహ్న సమయంలో గాఢ నిద్రలో మునిగి తేలుతూ దర్శనమిచ్చారు.గ్రామీణుల చెంతకే పాలన గ్రామ స్వరాజ్యం కోసమే సచివాలయం అంటూ అధికారులు చెప్తున్నారే తప్ప కింద స్థాయి సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.పలు సమస్యలతో గ్రామస్థులు రోజు సచివాలయానికి వెళ్తూ ఉంటారు కానీ అక్కడ పట్టించుకునే నాథుడే లేరని పలువురు గ్రామస్థులు తెలియచేసారు.సచివాలయానికి కూడా సమయపాలన పాటించకుండా వారి ఇష్టానుసారంగా వచ్చి వెళ్తుంటారని గ్రామస్థులు తెలిపారు.ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువవ్వడంతో సచివాలయం సిబ్బంది మమ్మల్ని అడిగే వారు ఎవరున్నారులే అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమయపాలన పాటించేలా సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యానికి అడ్డుకట్ట వెయ్యాలని విధులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## జిల్లా ఉత్తమ ఇంజనీరింగ్ అసిస్టెంట్గా ఎంపికైన వర్ర గురు ప్రసాద్

**కొమరోలు పెన్ పవర్ జనవరి 25**



కొమరోలు లోని గ్రామ సచివాలయం 2లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వర్రా గురు ప్రసాద్ జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో పలువురు అధికారులు ఉద్యోగులను తమ అవార్డుకు ఎంపిక చేశారు. అందులో భాగంగా కొమరోలు లోని గ్రామ సచివాలయం 2లో ఇంజనీర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న వర్ర గురు ప్రసాద్ జిల్లా ఉత్తమ ఇంజనీరింగ్ అసిస్టెంట్గా ఎంపికైనట్లుగా జిల్లా శాఖ అధికారులు శనివారం ప్రకటించారు. ఆ మేరకు గురు ప్రసాద్ ఆదివారం ఒంగోలులోని పేరెడ్ గ్రౌండ్లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్, ఇన్చార్జి మంత్రి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోనున్నారు .గురు ప్రసాద్ 2020 అక్టోబర్ 2 నుంచి కొమరోలు గ్రామ సచివాలయం 2లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా నీతి నిజాయితీతో చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేస్తూనే కొమరోలు గ్రామ సచివాలయం 1 ఇంజనీరింగ్ అసిస్టెంట్గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి పలువురితో అభినందనలు పొందారు .జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపికైన గురు ప్రసాద్ ను కొమరోలు మండల ఎంపీడీవో మస్తాన్వలి, పి ఆర్ ఈవో డి బ్రహ్మయ్య, కొమరోలు గ్రామ సచివాలయాల కార్యదర్శులు బ్రహ్మయ్య, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాసులు తోపాటు పలు అధికారులు సచివాలయాల సిబ్బంది అభినందిస్తున్నారు.

## దొనకొండలో ఈరోజు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ పురస్కారం









**దొనకొండ జనవరి 25 పెన్ పవర్:**

మండల కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల తహశీల్దార్ బి రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు, మండలంలోని పలువురు అధికారులు సమక్షంలో విద్యార్థులతో కలిసి అవకాహన కల్పిస్తూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి మండల అభివృద్ధి కార్యాలయం మూడు రోడ్ల సెంటర్ మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.దొనకొండ లో ఈరోజు 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని దొనకొండ మండల అధికారుల సమక్షంలో ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఈ కార్యక్రమానికి కేంద్ర ఎన్నికల సంఘం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. తాసిల్దార్ కార్యాలయం నుండి మండల అభివృద్ధి కార్యాలయం మూడు సెంటర్ల సర్కిల్ మానవహారంగా ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. అంతేకాకుండా తప్పులు లేని ఓటర్ జాబితా తయారు చేసే ఉద్దేశమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశమని తెలిపారు. 18 సంవత్సరములు నిండిన బాల బాలికలు ప్రతి ఒక్కరు ఓటర్ యొక్క ప్రాముఖ్యత తెలియజేసేందుకు భావితరాల పౌరులైన విద్యార్థులకు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి ఈ అంశంపై పలు పోటీలు నిర్వహించి ప్రశంస పత్రాలు అందించారు. అదే క్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ. ఓటు అనే ఆయుధం ఎంత విలువైనదో వివరిస్తూ మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వివి, రామాంజనేయులు, కేజీబీవీ పిఈటి మరియు సిబ్బంది, జిల్లా పరిషత్ హైస్కూల్ పిడి మరియు సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది కేజీబీవీ మరియు కాలేజ్, హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు ఉదయం 7 గంటల కల్లా ప్రధాన రోడ్లను శుభ్రం చేయాలి – కమిషనర్ వెంకటేశ్వరరావు







**క్రైమ్ రిపోర్టర్. ఒంగోలు. పెన్ పవర్. జనవరి 25**

ఒంగోలు నగరంలోని ప్రధాన రహదారులు పారిశుధ్య కార్మికులు ఉదయం 7:00 కల్లా శుభ్రంగా చేసి ప్రజలకు మంచి వాతావరణాన్ని కల్పించాలని ఒంగోలు నగరపాల సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. ఒంగోలు నగరంలోని నాలుగవ డివిజన్ మరియు కొత్తపట్నం బస్టాండ్ ప్రాంతాల శనివారం ఉదయం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 7 గంటలకు లోపల నగరంలోని ప్రధాన రహదారులను తప్పనిసరిగా శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. కొత్తపట్నం బస్టాండ్ లోని అన్నా క్యాంటీన్ లో పేద ప్రజలకు అందిస్తున్న టిఫిన్ నాణ్యతను పరిశీలించారు. సాధారణ ప్రజలతో మాట్లాడి క్యాండిల్ లో ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నోడల్ ఆఫీసులో తప్పనిసరిగా విజిట్ చేసి అక్కడ ప్రజలకు అందపడుతున్న ప్రమాణాలను తెలుసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది నగరపాలక ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పారిశుధ్యం విభాగ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్.కె.టెంట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.


**పెన్ పవర్ పామూరు జనవరి 25**

పట్టణంలో లక్ష్మీ టవర్స్ దగ్గర శనివారం ఆర్.కె.టెంట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు . అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రాచూరి ఏలియా ప్రముఖులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు , కనిగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు యారవ శ్రీనివాసులు , యాదల సాయి కిరణ్ ,యమ్.పి.టి.సి సభ్యులు బొల్లా నరసింహారావు , ఇర్రి కోటిరెడ్డి, రిటైర్డ్ గళ్ళ చిన్నయ్య, గుండుపల్లి శ్రీనివాసులు, పాలపర్తి రమణయ్య, బద్దిపూడి మార్క్, స్వయంకృషి సేవ సంస్థ షేక్ నాయబ్ రసూల్ , షేక్ సుభాని, శేషం మోసే, టీడీపీ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు .





## ఫిబ్రవరి రెండవ తేదీన శ్రీకృష్ణ లీలారించోలి గ్రంథ ఆవిష్కరణ




**క్రైమ్ రిపోర్టర్. ఒంగోలు. పెన్ పవర్. జనవరి 25**

కళా మిత్రమండలి (తెలుగులోగిలి) వి వి ఐ టి సంయుక్త నిర్వహణలో ప్రముఖ పద్య కవి, గిడుగు పురస్కార గ్రహీత డివిఎం సత్యనారాయణ రచించిన"శ్రీకృష్ణ లీలరించోలి"గ్రంథ ఆవిష్కరణ సభ ఒంగోలు నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం ఉదయం పదిగంటలకు జరుగుతుందని కళా మిత్రమండలి జాతీయ సమస్త అధ్యక్షు కార్యదర్శి నూనె అంకమ్మరావు, సింహాద్రి జ్యోతిర్మయి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా మరియు పుస్తకావిష్కరణ కర్తగా అవనిగడ్డ శాసనసభ్యులు పూర్వపు ఉపసభాధిపతి డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా వాసిరెడ్డి విద్యాసాగర్, సరస్వతి పుత్ర డాక్టర్ బూ సరపల్లి వెంకటేశ్వర్లు ,వీరవల్లి సుబ్బారావు, నాగభైరవ ఆదినారాయణ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేల అరుణాతోపాటుగా అనేకమంది సాహితీ ప్రముఖులు హాజరవుతున్నారని కవులు కళాకారులు కళాభిమానులు కార్యక్రమానికి పెద్ద సంఖ్యల హాజరై ఈ సభను జయప్రదం చేయాలని సంస్థ అధ్యక్షులు నూనె అంకమ్మరావు తెలిపారు.

## చర్మకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డేనియల్



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 25**

ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పి.డేనియల్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బుల్లా బాబురావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డేనియల్ మాట్లాడుతూ తాను ప్రకాశం జిల్లా కొప్పోలు గ్రామానికి చెందిన వ్యక్తినని, తాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు.

## పొదిలిలో ఘనంగా ఓటర్ల దినోత్సవం వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ జనవరి 25**

పొదిలిలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వేడుకలను నిర్వహించారు శనివారం నాడు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవ వేడుకలను ఎంతో అట్టహాసంగా జరిపారు ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకున్న ప్రాధాన్యతను వివరించారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి షేక్ జైను లాబ్దిన్, మండల డిప్యూటీ తహసిల్దార్ సాజిదా, పి ఎల్ వో లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు "సాంబన్న"జన్మదినోత్సవ పండుగ

**వేడుకలకు ముస్తాబైన ఏలూరి క్యాంప్ కార్యాలయం**

**నియోజకవర్గం వ్యాప్తంగా వేడుకలు**

**మెగా ఉచిత వైద్య శిబిరం, మెగా ఉచిత కంటి వైద్య శిబిరం**

**క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్**

**దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మోటార్ సైకిల్స్**

**వృద్ధులకు వీల్ చైర్స్, చేతి కర్ర, వినికిడి యంత్రాలు, మెడ నడుము పట్టీలు పంపిణీ**

**ఏలూరి యూత్ ఫిట్ నెస్ సెంటర్ ప్రారంభం**

**పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం**

**అమరావతి హాస్పిటల్ సౌజన్యంతో కార్డియాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, న్యూరో సేవలు**

**పలు వ్యాధులకు ఉచిత మందులు పంపిణీ**

**అవసరమైన వారికి ఉచిత స్కానింగ్ ,రక్త పరీక్షలు**

**తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**

**పేద మహిళలకు సాంబన్న కుట్టు మిషన్ల పంపిణీ**

**కేకులు బొకేలు శాలువాలకు దూరమంటూ ప్రకటన**

**పేద విద్యార్థులకు సహాయపడేలా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు**

**వేలాది మందికి వాటర్ బాటిల్స్, మంచినీరు ఏర్పాట్లు**









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 25**

విజనరీ లీడర్ పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయం ముస్తాబయింది. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి తన పుట్టినరోజును ఎలాంటి ఆడంబరాలు లేకుండా ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ పలు సేవా కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. అభివృద్ధి ప్రదాత ఓటమి ఎరగని నేత జన్మదిన వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా ఊరు వాడలో పర్చూరులో సంబరంల నిర్వహించేందుకు శ్రేణులు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వేదికగా జన్మదినోత్సవ వేడుకలను పలు సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ క్యాంపులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఉచిత జనరల్ వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరం,క్యాన్సర్, వైద్య పరీక్షలు, రక్తదాన శిబిరం, స్కానింగ్ పరీక్షలు, ఉచితంగా మందులు అందించనున్నారు.

**ఉచితంగా వైద్య శిబిరం...**

ఎమ్మెల్యే ఏలూరి పుట్టినరోజు వేడుకల సందర్భంగా గుంటూరు అమరావతి హాస్పిటల్ సౌజన్యంతో భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరాలజీ , గ్యాస్ట్రోఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థో, యూరాలజీ, రేడియాలజీ, వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. వీటితోపాటు ఎకో ,స్కానింగ్ పరీక్షలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారు. ఆస్పత్రి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పరీక్షలు చేసేలా పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నారు.

**ఉచిత మెగా కంటి వైద్య శిబిరం....**

ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నోవా అగ్రిటెక్, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరికి కంటి చూపు అందించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి నిరంతరం ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ పంపిణీ...**

ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా 80 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మూడు చక్రాల సైకిలను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సైకిల్ అందించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విశేష కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సైకిల్స్ అందించాలని చర్యలు చేపడుతున్నారు. 20 మందికి ఎలక్ట్రికల్ మూడు చక్రాల సైకిళ్ళ ను అందజేశారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, మెడ పట్టీలు, నడుము పట్టీలు, అందించేందుకు ఎమ్మెల్యే ఏలూరి కృషి చేస్తున్నారు. సుమారు 300 మందికిపైగా వీటిని అందించేందుకు చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి తొలి విడతలో వీటిని అందించనున్నారు.

**మెగా రక్తదాన శిబిరం...**

ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ తెలుగు యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈ నెల 26 వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం వరకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఇందుకోసం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు.

**గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ప్రారంభం...**

నిరుద్యోగ యువతకు శిక్షణ ఉపాధి ఉద్యోగం కల్పించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ ,విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్

డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు ఫౌండేషన్ ను ఆవిష్కరించనున్నారు. ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపట్టనున్నారు. అలాగే నిరుద్యోగ యువతకు కంప్యూటర్ స్కిల్స్ నేర్పించేందుకు గ్రీన్స్ స్పార్క్ ఫౌండేషన్ ఎలమంచిలి ఫౌండేషన్, రోటరీ క్లబ్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫౌండేషన్ ను ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రారంభించనున్నారు.

**ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ ...**

పర్చూరు నియోజకవర్గ గ్రామీణ యువకులను శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంచాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన క్యాంపు కార్యాలయంలో ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ ను నిర్మించారు. అలాగే అవుట్ డోర్ జిమ్ ను సైతం ఏర్పాటు చేస్తున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించనున్నారు.

**భారీ ఏర్పాట్లు...**

అభిమాన నాయకుడు జన హృదయ నేత ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవ వేడుకలకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా భారీ షామీయానాలు, ఎల్ఈడి స్క్రీన్లు, వాటర్ బాటిల్స్, భారీ ఎత్తున అన్నదాన ఏర్పాట్లు చేపడుతున్నారు. ఎమ్మెల్యే ఏలూరి పర్యవేక్షణలో ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది









**కొమరోలు పెన్ పవర్ జనవరి 25**

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని పౌరులకు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత ఓటర్లందరిపై ఉన్నదని కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు .జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఆ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో విలువైందని ,ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు భారత రాజ్యాంగం పౌరులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు కల్పించడమే కాకుండా నిర్భయంగా ఓటు వేసే సౌకర్యం కూడా కల్పించిందన్నారు.18 సంవత్సరాలు వయసు నిండిన పౌరులు అందరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు గురికాకుండా స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవలసిందిగా ఆమె కోరారు.ఆ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కార్యాలయ సిబ్బంది ,వీఆర్వోలు, ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురితో ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వకృత్వ వ్యాస్ రచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. అదే కార్యక్రమంలో సీనియర్ సిటిజనులైన ఇరువురికి శాలువాలతో సన్మానించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద నుంచి పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై తాసిల్దార్ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అక్కడ విద్యార్థులు, అధికారులు ఉపాధ్యాయులు ఓటర్లు మానవహారంగా ఏర్పడగా పలువురు ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తాసిల్దార్ భాగ్యలక్ష్మి ఉపన్యసించారు. ఆ కార్యక్రమంలో మండల సర్వేయర్ పఠాన్ సిలార్ ఖాన్ ,తాసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్లు పెద్ద దేవనాయక్ ,రంగనాయకులు, శ్రీవిద్య ,కంప్యూటర్ ఆపరేటర్ ఉషారాణి ,ఎలక్షన్ డేటా ఆపరేటర్ రాజ్యలక్ష్మి, వీఆర్వోలు రమణారావు, హనీషా ,పాండు, ఇక్బాల్ ,ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ ,ఫిజికల్ డైరెక్టర్ విజయకుమార్ తో పాటు పలువురు విఆర్వోలు వీఆర్ఏలు , పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యాలయ సిబ్బంది కార్యాలయం ఎదుట రంగు రంగుల ముగ్గులతో వేసిన ఆకృతి పలువురిని ఆకర్షించి అలరించింది.

## ఈనెల 27 నుండి దివ్యాంగుల పరికరాల గుర్తింపు శిబిరాలు ఏర్పాటు.

**క్రైమ్ రిపోర్టర్. ఒంగోలు. పెన్ పవర్. జనవరి 25.**

జనవరి 27వ తారీకు నుండి జనవరి 31వ తేదీ వరకు జిల్లాలోని ఐదు ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఆ లింకో భారత్ సమస్త మరియు జిల్లా యంత్రాంగం వారి ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయోవృద్ధులుకు అవసరమైన సహాయక ఉప పరికరాలు గుర్తింపు కు శిబిరాలు ఏర్పాటు చేశామని విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధికారి అర్చన ఒక ప్రకటనలో తెలిపారు. 27వ తేదీ జిల్లా పరిషత్ హై స్కూల్ కొండేపి లోను, 28వ తేదీ జిల్లా పరిషత్ బాలురహై స్కూల్ సింగరాయకొండ లోను, 29వ తేదీ ఏరియా హాస్పిటల్ గిద్దలూరు లోను, 30వ తేదీ అమరావతి గ్రాండ్ కనిగిరిలోను, 31వ తేదీ ఆర్ అండ్ బి బంగ్లా దర్శిలోని జరుగుతుందని దివ్యాంగులు ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఇతర సర్టిఫికెట్లు తీసుకొని హాజరుకావాలని అర్చన తెలిపారు.

## ఎమ్మెల్యే ఏలూరి జాబ్ ఫెయిర్ కు విశేష స్పందన

**పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగ యువత**

**కష్టపడి చదివి లక్ష్యాన్ని చేదించాలి**

**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 25**

క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమతో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చు అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించారు. జాబ్ ఫెయిర్ కు 500 మంది యువతీ యువకులు హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ, యువకులకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పినే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో యువతి.. యువకులు కష్టపడే చదివేతత్వం ఉన్న ఉపాధి లేని నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు.అభ్యర్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. సమాజంలో ఎక్కువగా ఉండే కోర్సులను నేర్చుకోవటంతో పాటు ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఈ ఎంప్లాయిమెంట్ సెల్ ఒకే రోజు కాకుండా లాంగ్ టర్మ్ సమగ్రంగా ఏర్పాటు చేస్తామన్నారు. యువతీ యువకుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు త్వరలో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.